ప్రజాశక్తి


ఆదివారం 28 మే 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో కార్మికులను పరామర్శిస్తున్న కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు

'ఎస్ఎల్' బాధితులకు చికిత్స

కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, విజయవాడ అర్బన్ : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో గల ఎస్ఎల్ ఫార్మాస్యూటికల్ కెమికల్ కంపెనీలో విషపూరిత వాయువులు వెలువడి ముగ్గురు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న గుంటూరు జిల్లా తెనాలికి చెందిన శివ ప్రసాద్, అస్సాం రాష్ట్రానికి చెందిన జిహిరుల్ రెహమాన్, అబీబ్ అస్వస్థతకు గురై పడిపోవడంతో వారిని విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి నిలకడగా ఉంది. ఈ కెమికల్ గ్యాస్ లీకైన ఘటనలో ఎస్ఎల్ ఫార్మాస్యూటికల్ కెమికల్ కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏ శాఖ అనుమతిలేకుండా ఈ కంపెనీ నడుస్తున్నట్లు తెలిసిందన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేసే అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తే ప్రమాదం తగ్గే అవకాశం ఉందన్నారు. ఆటోనగర్‌లోని కెమికల్ కంపెనీల్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులుగానీ, సంబంధిత కంపెనీల యజమాన్యాలుగానీ స్పందించడంలేదని విమర్శించారు. విజయవాడ (మిగతా 6లో)

ప్రధాన వార్త మెయిన్ పేజీలో

బందరుపై 'రియల్' కన్ను

✿పోర్టు, మెడికల్ కళాశాల నిర్మాణాలతో జోరుగా స్థిరాస్తి వ్యాపారం ✿జాతీయ రహదారులతో ఊతం





ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కరోనా తర్వాత మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో నీరసించిన స్థిరాస్తి వ్యాపారం, వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు మళ్లీ జోరందుకున్నాయి. బందరుకు కనెక్టవిటీ ఉన్న రెండు జాతీయ రహదారుల నిర్మాణం పూర్తవ్వడం, ఈ రహదారులకు పోర్టు అనుసంధాన రహదారి నిర్మాణం జరుగుతుండడం, మరోపక్క మెడికల్ కళాశాల మొదటి దశ నిర్మాణ పనులు పూర్తికావడం, తాజాగా పోర్టు నిర్మాణ పనులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడం వంటి పరిణామాలతో బందరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది. దీంతో వ్యవసాయ భూముల ధరలకు రెక్కలొచ్చాయి.

రియల్ సంస్థల అన్వేషణ...భూముల ధరలకు రెక్కలు

మౌలిక వసతులు, వ్యాపార, విద్యా సంస్థలు, పోర్టు నిర్మాణంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల చూపు బందరు వైపు మళ్లింది. బందరులో ఇప్పటికే ఐదు సంస్థలు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తుండగా, తాజాగా విజయవాడలోని ప్రముఖ సంస్థలు ఈ ప్రాంతంలో భూముల కొనుగోలుకు అన్వేషణ ప్రారంభించాయి. దీంతో భూముల ధరలు పెరిగాయి. బందరు-పెడన రోడ్డు హర్షా కళాశాల సమీపంలో నూతనంగా రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు. ఇక్కడ గజం రూ.11 వేల చొప్పున వ్యాపార సంస్థ విక్రయాలు మొదలెట్టింది. బందరు-విజయవాడ జాతీయ రహదారి గూడూరు సమీపంలో మరో వెంచర్ ఏర్పాటుకు ప్రముఖ రియల్ సంస్థ భూములను అన్వేషిస్తోంది. నాలుగు వరుసలుగా అభివృద్ధి చెందిన కత్తిపూడి- ఒంగోలు జాతీయ రహదారికి సమీపంలో మాచవరం, సుల్తానగర్, కలేఖాన్‌పేట తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూముల ధరలు ఎకరం రూ.40 లక్షల నుంచి రూ.2 కోట్లకు చేరాయి. బందరు పోర్టు నుంచి జాతీయ రహదారికి కనెక్టవిటీ రోడ్డు నిర్మాణంతో పోతేపల్లి, హుస్సేన్ పాలెం గ్రామాల్లో ప్రధాన రహదారి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో గజం రూ.6 వేలకు విక్రయించిన భూములు ధరలు తాజాగా రూ.10 వేలకు చేరాయి. గతంలో వ్యవసాయ భూముల ధరలు ఎకరం రూ.25 లక్షలుండగా, ప్రస్తుతం రూ. 40 లక్షలకు చేరింది. బందరు మెయిన్ రోడ్డులో గజం రూ.50 వేలకు, డీమార్టు ఏర్పాటయ్యాక బైపాస్ రోడ్డులోని గజం రూ.30 వేలకు చేరాయి. మెడికల్ కళాశాల సమీపంలోని ఆర్టీసీ కాలనీలోనూ భూములకు డిమాండ్ పెరిగింది. పోర్టు నిర్మాణం, కళాశాల అడ్మిషన్లు, ఇతరత్రా వ్యాపార లావాదేవీలు పెరిగితే భూముల ధరలు మరింత పెరుగుతాయని వాటి యజమానులు ఆశిస్తుండగా, పూర్తి స్థాయిలో ధరలు పెరగకముందే భూములను కొనుగోలు చేసి వ్యాపార లావాదేవీలను విస్తృత పరుచుకోవాలని రియల్ ఎస్టేట్ సంస్థలు ఆశిస్తున్నాయి. ఈ క్రమంలోనే బందరులో రిజిస్ట్రేషన్‌శాఖ ఆదాయం కూడా పుంజుకుంటోంది.

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు

రేపు కృష్ణా కలెక్టర్‌తో సామూహిక రాయబారం

హాజరుకానున్న బి.వి.రాఘవులు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.రఘు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు, మరింత మెరుగుదలకు కృష్ణా జిల్లా కలెక్టర్‌తో ఈనెల 29వ తేదీ ఉదయం 9 గంటలకు సామూహిక రాయబారం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు తెలిపారు. సామూహిక అర్జీలు ఇవ్వడానికి ఉపాధి కార్మికులు పెద్దఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మచిలీపట్నంలోని సంఘ కార్యాలయంలో రఘు మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివనాగమణి తదితరులు పాల్గొంటారని తెలిపారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి తగ్గిపోయిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గ్రామీణ పేదలకు ఆసరాగా ఉంటున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెడుతోందన్నారు. జిల్లాలో జాబ్ కార్డుదారులకు పూర్తి స్థాయిలో ఉపాధి పనులు కల్పించడం లేదన్నారు. ఈ చట్టం ద్వారా 100 రోజులు పనులు కల్పించాల్సి ఉండగా, కేవలం సగటున 40 రోజులు మాత్రమే పనులు కల్పిస్తున్నారని, తోట్లవల్లూరు, నాగాయలంక, కోడూరు తదితర మండలాల్లోనైతే 20 రోజులు మాత్రమే ఉపాధి పనులు చూపుతున్నారని తెలిపారు. ఉపాధి పనుల్లో పంట, మురుగు బోదులను కార్మికులతో తవ్విస్తున్నారన్నారు. ఈ చట్టంలో అవకాశం ఉన్నా చెరువు తవ్వకాలకు కార్మికులను ఉపయోగించడం లేదన్నారు. కొన్ని గ్రామాల్లో యంత్రాలను ఉపయోగించి మట్టి తవ్వకాలు చేస్తుంటే, మరికొన్ని గ్రామాల్లో చెరువులను ఎండ గట్టకుండా లీజుకు ఇవ్వడంతో కార్మికులకు పనులు దొరకడం లేదన్నారు. ఈనేపథ్యంలోనే గత నెల రోజులుగా జిల్లాలోని 23 మండలాల్లో 205 గ్రామాల్లో ఉపాధి చట్ట పరిరక్షణకు ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. 100కుపైగా గ్రామ సచివాలయాల్లో సంతకాలతో అర్జీలు సమర్పించామన్నారు. ఉపాధి చట్ట పరిరక్షణలో భాగంగా ఈనెల 29న జరిగే సామూహిక రాయబారంలో ఉపాధి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి, మచిలీపట్నం నగర అధ్యక్ష కార్యదర్శులు బూర సుబ్రహ్మణ్యం, సిహెచ్.జయరావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల టూర్ షెడ్యూల్ ఖరారు

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేటర్లు విజ్ఞాన (విహార !) యాత్ర అంశంపై అధికార వైసిపి ఫ్లోర్‌లీడర్ అరవ వెంకటసత్యనారాయణ ఛాంబర్లో శనివారం సమావేశం జరిగింది. ఈ యాత్రలో సందర్శించే నగరాలు, పట్టణాలు, పర్యాటక ప్రాంతాలతోపాటు టూర్ షెడ్యూల్‌పై చర్చించారు. కార్పొరేటర్లు, కార్యాలయ సిబ్బందితోపాటు కార్పొరేషన్‌తో సంబంధం లేకుండా పలువురు మహిళా కార్పొరేటర్ల భర్తలు కూడా ఈ యాత్రకు వెళుతున్నారు. ఈనెల 31వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రైవేటు ట్రావెల్స్‌లో విజయవాడ నుండి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకుంటారు. ఆరాత్రికి అక్కడే బస చేసి 1వ తేదీ ఉదయం 9 గంటలకు విమానంలో వెళతారు. 45 మంది కార్పొరేటర్లతోపాటు విఎంసి సిబ్బంది విఎఎస్ ఎ రవిచంద్ర, వెహికల్ డిపో ఎఇ, మరో ఇద్దరితోపాటు ఐదుగురు కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు మొత్తం 54 మంది 9 పర్యాటక ప్రదేశాలను చుట్టివస్తారు. ముఖ్యంగా ఆరు కార్పొరేషన్లను సందర్శిస్తారు. కార్పొరేటర్లు, సిబ్బంది ఒక్కొక్కరికి రూ. 85 వేల చొప్పున 49 మందికి (మిగతా 6లో)

పది ఫలితాల్లో 77.78 శాతం ఉత్తీర్ణత

నందిగామ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి



ప్రజాశక్తి-నందిగామ: పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో నందిగామ గురుకుల పాఠశాల విద్యార్థులు 77.78 శాతం ఉత్తీర్ణత సాధించారని నందిగామ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వి రమాదేవి తెలిపారు. శనివారం ఆయన ప్రజాశక్తి మాట్లాడుతూ నందిగామ గురుకుల పాఠశాలలో 36 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష హాజరు కాగా 28 మంది విద్యార్థులు పాసైనరని తెలిపారు. అమల విద్యార్థికి 538 మార్కులు వనితకు 500 మార్కులు గోపిక 450 మార్కులు సాధించి ప్రధమ ద్వితీయ తతీయ స్థానాలు సాధించారని చెప్పారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలో తమ విద్యార్థి అమల 538 మార్కులు సాధించి తతీయ స్థానంలో నిలిచారని చెప్పారు. 13 మంది మొదటి స్థానం 9 మంది విద్యార్థులు స్థానం విద్యార్థులు తతీయ స్థానంలో పాసైనారని తెలిపారు. పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని క్రాప్ టీచర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పీజీ టు పోస్టులు భర్తీ చేయవలసి ఉన్నాయని అందువల్ల పాఠశాలలో ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు టీచర్ కొరత ఉందని చెప్పారు . సీబీఎస్ఈ విధానంలో విద్యార్థులకు విద్యా బోధిస్తున్నామని నాణ్యమైన, మన్నికైన విద్య అందిస్తున్నామని చెప్పారు.

ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాల చాలా ఎక్కువగా ఉందని 200 మంది విద్యార్థులు ఉండగా 181 మంది మాత్రమే తరగతి, వసతి గదులు, బోజనశాల ఇరుకుగా ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం నందిగామ మండలం రాఘవాపురం కొండ పక్కన ఐదు ఎకరాల స్థలం కేటాయించిన ఇంతవరకు పాఠశాల భవనం నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని చెప్పారు. రాఘవాపురం గ్రామం వద్ద గురుకుల పాఠశాల నిర్మాణం కోసం తమ వంతు కషి చేస్తూ జిల్లా కలెక్టర్ ను అనేకసార్లు కలిసినట్లు చెప్పారు. ప్రతి తరగతికి 40 మంది విద్యార్థులు ఉంటున్నారని, విద్యార్థినులు అందరికీ ప్రతిరోజు పౌష్టికాహారం ఇస్తున్నామని చెప్పారు గత ఏడాది ప్రతిరోజు ఉదయం పూట పాలు, సాయంత్రం పూట అరటికాయ , ప్రతిరోజు గుడ్డు, రాగి జావా ఇవ్వడం జరిగిందన్నారు. ఉదయం పూట రోజుకు ఒక విధంగా కిచిడి, పులిహార, ఇడ్లీ ,ఉప్మా, పొంగల్, పూరి, పల్లి చట్నీ, ఆలు కుర్మా టిఫిన్ కి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనం కింద రైస్, సాంబారు , ఆలుఇగురు, కర్డ్, బెండకాయ ఇగురు, గోరుచిక్కుడు ఇగురు, అరటికాయ ఇగురు, వంకాయ ఇగురు, గోంగూర చట్నీ, చికెన్ కర్రీ, రోజుకో విధంగా పౌష్టికాహారం అందజేయడం జరిగిందని చెప్పారు. రాత్రి సమయంలో బట్టర్ మిల్క్, తోటకూర పప్పు, దోసకాయ కూర, రైస్, తాలింపు అన్నం, చికెన్ కర్రీ, గోంగూర పచ్చడి, ఆలు కూర, పాలకూర పప్పు, తోటకూర పప్పు, గోంగూర పప్పు రకరకాల కూరగాయలతో రోజుకు ఒక విధంగా వెరైటీతో వడ్డించడం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వం ఇచ్చే మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టడం జరుగుతుంది అని చెప్పారు. జూన్ మొదటి వారంలో తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు.



వాలంటీర్లే సంక్షేమ సారథులు : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గ్రామ స్వరాజ్య స్థాపనకై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా వాలంటీర్ వ్యవస్థను స్థాపించారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక పట్టణ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పట్టణానికి చెందిన వాలంటీర్లు కు వాలంటీర్లు వందనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని ఇటీవల వాలంటీర్లకు ప్రభుత్వం అందజేసిన సేవా వజ్ర, సేవా రత్న అందుకున్న వాలంటీర్లను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నేడు జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 280 మందికి వాలంటీర్ల వందన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు, ఈ సందర్భంగా వాలంటీర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సేవ వజ్రా అందుకున్న ధారా వసంత్ కుమార్, గాదె నాగమణి లను ఘనంగా సత్కరించారు. వారు ఉన్నత విద్య అభ్యసించినప్పటికీ వాలంటీర్గా సేవలు అందిస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. అలాగే సేవా మిత్ర అందుకున్న ఐదుగురు వాలంటీర్లను కూడా అభినందించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా వాలంటీర్లు అందరూ కూడా ఉత్తమ సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తద్వారా ప్రజల్లో కూడా మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, అనుబంధం విభాగాల అధ్యక్షులు, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, పెనుగంచిప్రోలు సచివాలయల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు వట్టెం మనోహర్, నూకల సాంబ, గింజుపల్లి వెంకటరామయ్య, పూసల పుల్లారావు, కాశీ కిషోర్, దువ్వల రామకష్ణ, పాకలపాటి డేవిడ్ రాజు, కో - ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు, చైతన్య శర్మ, కమిషనర్ మల్లేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రసాదం తయారీ పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడిలో ప్రసాదాల తయారీ విభాగాన్ని ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు శనివారం పరిశీలించారు. ప్రసాదం తయారీ కేంద్రం వద్ద ప్రసాదం ముడిసరుకులు, నాణ్యత, బరువు, ప్యాకింగ్, శానిటేషన్, వసతులు తదితరములను పరిశీలించి, సదరు అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి వేసవి సందర్భంగా ప్రసాదం తయారీ వద్ద తీసుకుంటున్న జాగ్రత్తలు, మరియు వివరములు అడిగి తెలుసుకొని, మెరుగైన సేవలు అందించుటకు సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు.



అవినీతిపై చర్చకు వైసిపి సిద్ధమా? : బిఎస్‌పి

ప్రజాశక్తి-నందిగామ: నవ నందిగామ నిర్మాణంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై బహిరంగ చర్చకు వైసిపి పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారా అని బహుజన సమాజవాది పార్టీ నాయకులు ప్రశ్నించారు. నందిగామ పట్టణంలోని బిఎస్పీ పార్టీ ఆఫీస్ నందు శనివారం విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ బర్రె ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నందిగామ నియోజకవర్గం లోని గ్రామాలలో మౌళిక వసతులు కల్పనలో పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. నియోజకవర్గ నాయకులు అండదండలతో కాంట్రాక్టర్ల రూపంలో ప్రభుత్వ సొమ్మును కాజేస్తూ స్థానిక నాయకులు నందిగామ నియోజకవర్గంను అతలాకుతలం చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు దున్నా కోటేశ్వరరావు, కామా దినేష్, చందారపు కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 46వ డివిజన్ కెఎల్ రావు పార్క్ వద్ద 46, 47, 48, 49, 50 డివిజన్ల వార్డు సచివాలయాలలో సేవలు అందుస్తున్న వార్డ్ వాలంటీర్లందరికీ శనివారం నాడు సేవా మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర పురస్కారాల మహోత్సవం జరిగింది. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పురస్కర గ్రహీతలకు శాలువ కప్పి ప్రశంస పత్రాలు అందిచారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ పురస్కారాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందించేందుకు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. వాలంటరీలు అంటే జగనన్న మానస పుత్రికలన్నారు. పేదలకు మంచి చేసే వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు బోయి సత్యబాబు, అత్తులూరి ఆదిలక్ష్మి, గోదావరి గంగ, బంక విజయ, రాయన నరేంద్ర, గోదావరి బాబు తదితరులు పాల్గొన్నారు.



వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

హెచ్‌డిఎఫ్‌సి పెన్షన్ పథకం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: హెచ్‌డిఎఫ్‌సి పెన్షన్ అసెట్స్ మేనేజ్‌మెంట్ సంస్థ 50 వేల కోట్ల టర్నోవర్ దాటినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీరామ్ అయ్యర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ బలమైన ఉనికిని దృవీకరించే విధంగా టర్నోవర్‌ను రీచ్ అయినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి పదవీ విరమణ తరువాత తమ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఒక మార్గం అవసరమని అన్నారు. అందుకు అనుగుణంగా రిటైర్మెంట్ ప్రణాళికతో ప్రత్యేక ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. రానున్న కాలంలో మరింత పథకాలను తీసుకురానున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-భవానీపురం

పశ్చిమ ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని దుర్గగుడి ఫ్లైఓవర్ కింద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటనపై శనివారం భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వీఆర్వో వెన్నెల ఇచ్చిన సమాచారం మేరకు ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ఫ్లై ఓవర్ కింద పార్కులో సుమారు 45 నుండి 50 సంవత్సరాల్లోపు వయసు కలిగిన ఊరు పేరు నివాస స్థలము తెలియని ఒక మగ శవం పడి వుంది. ఎమ్మెర్వో వెన్నెల ఇచ్చిన సమాచారం మేరకు ఎస్.ఐ. రామారావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫోటోలోని వ్యక్తి ఎవరికైనను తెలిసిన యెడల భవానీపురం పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో రాబోయే విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించడం అభినందనీయమని ఎన్‌టిఆర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. స్పందన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావుకు జూనియర్ కళాశాల ఏర్పాటు, తరగతుల ప్రారంభం గురించి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఈ విద్యా సంవత్సరం నుండే కళాశాల ప్రారంభించే విధంగా ఉత్తర్వులు ఇవ్వడం, బోధన సిబ్బందిని నియమించడం హర్షనీయమన్నారు. అనంతరం కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి తరగతి గదులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, చెరుకు ఆనందరావు పాల్గొన్నారు.




పుష్కర బాధితులకు సమాధానం చెప్పాలి : విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: 1వ డివిజన్ 4వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉద్ధంటి సునీతతో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు 1వ డివిజన్‌లో పర్యటించి, ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ వాహనం ప్రతి ఇంటికి వెళ్లేలా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. మ్యాన్ హెూల్స్ నుంచి మురుగు బయటకు పొంగకుండా.. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని వీఎంసీ అధికారులకు సూచించారు. అలాగే ఎక్కడా తాగునీటి పైపులైన్ల లీకులు లేకుండా చూడాలని తెలియజేశారు. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు. మహానాడులో టీడీపీ ప్రవేశపెట్టే 15 తీర్మాణాలు పూర్తిగా బోగస్ అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో ప్రజల సమస్యలకు ఎప్పటికప్పుడు తక్షణ పరిష్కారం లభిస్తుండటంతో ప్రతిపక్షాల పరిస్థితి ఏడుపే ఏడుపుగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే టిడిపి హయాంలో ప్రచార ఆర్భాటాలకు బలైన 29 మంది కుటుంబాలకు మహానాడు వేదికగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఇ రామకష్ణ, సీడీఓ జగదీశ్వరి, 29వ డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, నాయకులు ఉద్ధంటి సురేష్, కొండా మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలతో నూతన శోభ : ఉదయభాను

ప్రజాశక్తి-వత్సవాయి

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలను చేపట్టారని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. శనివారం మండలంలోని లింగాల గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో లింగాల గ్రామానికి చెందిన అంబోజి భాస్కరరావు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు నూతన గృహాలతో సరికొత్త శోభను సంతరించుకుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు యేశాల కనక చంద్రరావు, సచివాలయ కన్వీనర్ అంబోజి వెంకటకృష్ణ, అంబోజి ఆదం తదితరులు పాల్గొన్నారు.



అర్జీల పరిష్కారంలో అలసత్వంచూపితే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల పరిష్కారంలో సరైన ఎండార్స్మెంట్ ఇవ్వని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కారం, పేదలందరికీ ఇళు్,, రీ సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 83 మరలా వచ్చిన అర్జీలు ఉన్నాయని వాటిని సంబంధిత అధికారులు సాను కూలంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఒకసారి పరిష్కరించబడిన అర్జీ మరలా వచ్చిందంటే జిల్లాస్థాయిలో దానిని తీవ్రంగా పరిగణించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా అటువంటి అర్జీలను పరిశీలించి సంబంధిత గ్రామ కార్యదర్శులు, ఈవోపీఆర్ ఆర్డీలు తదితర సిబ్బందితో కలసి అర్జీదారుల గ్రామాలకు వెళ్లి వారితో మాట్లాడాలన్నారు. అర్జీదారులు అర్జీలలో ఏమి కోరారని, అధికారులు ఏమి ఎండార్స్మెంట్ ఇచ్చారో అది సరైనదా కాదా ఒకసారి గమనించాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యాక సంబంధిత అర్జీదారులతో ఫోటో తీసి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా అధికారుల స్థాయిలో పరిష్కారం కానీ అర్జీల వివరాలను తన దష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, ఎంపీడీవోలు తదితర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల ఆందోళన



ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారము కొరకు జరుగుతున్న వివిధ దశలతో జరిగే ఉద్యమ కార్యాచరణలో భాగంగా శనివారం గన్నవరం తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దామెర సీతారామయ్య ఆధ్వర్యంలో గన్నవరం రెవెన్యూ కార్యాలయం వద్ద "రిలే నిరాహార దీక్ష" కార్యక్ర జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు పరచి ఓ పి ఎస్ ను పునరుద్దరించాలనీ, ప్రతినెల 1వ తారీకున జీతభత్యాలు చెల్లించేలా చట్టం చేయాలన్నారు. అన్ని శాఖలలోని కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఉద్యో గుల .పి.ఎఫ్.కు భద్రత కల్పించాలని అన్నారు. 11 వ పి.ఆర్.పి. లోని %ణ.ూా%. బకాయిలు తక్షణం చెల్లించాలన్నారు. ఈ కారక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, వీఆర్వో సంఘం జిల్లా అధ్యక్షులు కె. అర్జునరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంటిపన్నుల దుర్వినియోగంపై లోకాయుక్తాకు ఫిర్యాదు

ప్రజాశక్తి- ఉయ్యూరు : పెనమలూరు గ్రామ పంచాయతీలో ఇంటిపన్నుల దుర్వినియోగంపై సామాజిక కార్యకర్త శ్రీనివాస్ గౌడ్ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. 47 లక్షల రూపాయల ఇంటిపన్నులు వసూలు చేసి గ్రామపంచాయతీకి జమ చేయని బిల్లు కలెక్టర్ షేక్ సంశుద్దిన్, పంచాయితీ కార్యదర్శులు పంచాయితీ విస్తరణ అధికారులు పై జిల్లా పంచాయతీ అధికారి ఎస్.వి.రాజేశ్వర నాయక్ను నివేదిక కోరుతూ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఉర్దూ అకాడమీ సభ్యురాలికి సన్మానం

ప్రజాశక్తి. చల్లపల్లి : చల్లపల్లికి చెందిన వైఎస్ఆర్ సీపీ మైనారిటీ విభాగం సీనియర్ నాయకురాలు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకమండలి సభ్యురాలు షేక్ దిల్షాద్ నజరానా.. రాష్ట్ర ఉర్దూ అకాడమీ కార్యదర్శి డాక్టర్ అయ్యూబ్ హుసైన్ ను మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ కార్యాలయంలో ఆయనను కలిసిన నజరానాను రాష్ట్ర కార్యదర్శి హుసైన్ ఘనంగా సత్కరించారు. పాలకమండలి ద్వారా ఉర్దూ అకాడమీ అభివద్ధిలో



భాగస్వాములు కావాలని హుసైన్ కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-గన్నవరం : వీకేఆర్ కళాశాలలో 1976-79 బి.ఏ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం గన్నవరం విద్యానగర్ లో జరిగింది. 45 సంవత్సరాల క్రితం బిఎ చదివిన విద్యార్థులు, అప్పటి అధ్యాపకులు హాజరయ్యారు. వారికి విద్యను బోధించిన వారి అధ్యాపక గురువులైన,వారికి అందు బాటులో ఉన్న గన్నె .వెంకట్రావు, జి.కోటేవ్వరరావు, గాంధీ బాబు, రాజేశ్వరి , సుబ్బారావు లను శాలువా,నూతన వస్త్రాల తోపూల మాలలతో ఘనంగా సత్కరించారు. ,నాటి 1977 దివి సీమ ఉప్పెన లోనూ,కళాశాల అధ్యాపకులు గ్రాంట్ ఇన్ ఎయిడ్ పోరాటం లోనూ చేయూతను అందించి, అభ్యుదయ భావాలతో ఆదర్శంగా నిలిచారు. తాము చదువుకున్న కళాశాలలో మౌలిక సదుపాయల కోసం తగు సహాయాన్ని చేస్తామని వారు తెలిపారు.



గురువులతో పూర్వ విద్యార్థులు

బుర్రపోతుపాలెంలో డిపిఒ పర్యటన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జిల్లాలో మళ్లీ మళ్లీ వస్తున్న అర్జీల పట్ల జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్ మచిలీపట్నం మండలం బుర్రపోతుపాలెం, గుండుపాలెం గ్రామాలలో శనివారం పర్యటించారు. బుర్రపోతు పాలెం గ్రామంలో డిపిఓ అర్జీదారునితో ముఖాముఖి మాట్లాడగా వీధి దీపాలు మరమ్మతు చేయాలని కోరారు. ఇందుకోసం సర్వీస్ వైరు అవసరం ఉందని గుర్తించి వచ్చే సోమ వారంలోగా ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ కి సూచించారు. అలాగే గుండుపాలెం గ్రామంలో రహదారులు భవనాల శాఖ రోడ్డు ఆక్రమించారని ఫిర్యాదు రాగా డిపిఓ సంబంధిత అర్జీదారునితో మాట్లాడి రోడ్డు మార్జిన్లో మార్కింగ్ వేయాలని సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ ఏ ఈ కి.



సమస్యలు వింటున్న డిపిఒ

సూచించారు. ఎవరైతే ఆక్రమించి ఉంటారో వారికి తదుపరి నోటీసులు ఇస్తామని అర్జీదారునికి తెలిపారు.దీంతో అర్జీదారుల్లో తమ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారి రావడం తమకెంతో సంతోషంగా ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు డిపిఓ పేర్కొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో గ్రామాల బాట పట్టిన అధికారులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పరిష్కరిస్తున్నప్పటికీ మళ్లీ మళ్లీ వస్తున్న అర్జీల పట్ల జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రం యావత్తు ప్రత్యేక దష్టి సారించింది. రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కా రానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యంగా ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేస్తూ ఉన్నారు. ఇందులో భాగంగా శనివారం పలువురు జిల్లా అధికారులు వారికి సంబంధించి మళ్లీ వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి గ్రామాల బాట పట్టారు.జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్ మచిలీపట్నం మండలం బుర్రపోతు పాలెం గుండుపాలెం గ్రామాలలో శనివారం పర్యటించారు. బుర్రపోతు పాలెం గ్రామంలో డిపిఓ అర్జీదారునితో ముఖాముఖి మాట్లాడగా వీధి దీపాలు మరమ్మతు చేయాలని కోరారు. ఇందుకోసం సర్వీస్ వైరు అవసరం ఉందని గుర్తించి వచ్చే సోమవారంలోగా ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ కి సూచించారు. అలాగే గుండుపాలెం గ్రామ పంచాయతీలో రహదారులు భవనాల శాఖ రోడ్డు ఆక్రమించారని ఫిర్యాదు రాగా డిపిఓ సంబంధిత అర్జీదారునితో మాట్లాడి రోడ్డు మార్జిన్లో మార్కింగ్ వేయాలని సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ ఏ ఈ కి. సూచించారు. ఎవరైతే ఆక్రమించి ఉంటారో వారికి తదుపరి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అర్జీదారునికి తెలిపారు. అలాగే పంచాయతీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్(ఎస్.ఈ) రమణ రావు పామర్రు మండలం కొత్తపేట, చాట్లవానిపురం గ్రామాల్లో సందర్శించి అక్కడి అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తపేటలో గ్రామంలో సీసీ రోడ్డు వేయాలని అర్జీదారుడు కోరగా ఆ రోడ్డు ప్రాంతం ప్రైవేటు భూమి అని దాత చెప్పడంతో ఈ విషయమై పూర్తిగా విచారణ చేపట్టి తగిన నిర్ణయం తీసుకుంటామని అర్జీదారునికి హామీ ఇచ్చారు. అదే విధంగా చాట్లవానిపురం గ్రామం ఎస్.సి.కాలనీలో అర్జీదారుడు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా తొలి విడతలో ఆ గ్రామానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపుతున్నామని పంచాయతీరాజ్ ఎస్ఈ అర్జీదారునికి తెలిపారు.దీంతో అర్జీదారుల్లో తమ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగం కదిలి రావడం తమకెంతో సంతోషంగా ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు డిపిఓ, పంచాయతీరాజ్ ఎస్ ఈ పేర్కొన్నారు.

బావపై దాడి

ప్రజాశక్తి-గన్నవరం : ఆస్తి తగాదాల నేపథ్యంలో బావను చితకబాదిన బావమరుదుల సంఘటన గొల్లనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది..పోలీసుల కథనం ప్రకారం..ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న అన్వర్ కు కర్నూల్ జిల్లా ఆత్మకూరు గ్రామంలో 3 ఎకరాలు భూమి ఉంది. గత కొంత కాలంగా అన్వర్కు చెందిన 3 ఎకరాలు భూమిని అమ్మేయాలని భార్య,బామర్దులు ఒత్తిడి చేస్తున్నారు. శనివారం ఉదయం అన్వర్ కంట్లో కారం కొట్టి కర్రలతో,రాడ్లతో చితక భాదారు.తీవ్ర గాయాలు పాలైన అన్వర్ ని పోలీసులు చికిత్స నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రమాబాయి అంబేడ్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు : పెనమలూరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ చైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్.. రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జమీల్ అహ్మద్ బేగ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్‌ని ఒక మేను పర్వతంగా నిలబెట్టిందన్నారు. రమాబాయితో బాబా సాహెబ్ వివాహం 1906 లో బైకుల్లా మార్కెట్ లో జరిగిందని, అప్పుడు బాబా సాహెబ్‌కి పద్నాలుగు ఏళ్ళు, రమాబాయికి తొమ్మిది ఏళ్ళు అన్నారు. బాబా సాహెబ్ ఉన్నత చదువులకోసం రమాబాయి ఎన్నో బాధలను అనుభవించిందన్నారు.. చివరకు 1935 మే 27న ఆమె తుదిశ్వాస విడిచారు. ఈ కార్యక్రమంలో అనుజార్ పాపారావు, ఎన్. మాణిక్యాలరావు, కె. లక్ష్మణరావు, కె. క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం ఎస్ఎన్ గోల్లపాలేం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐటియు కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ను నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్నారు. ఉపాధి కూలీ 600 కు పెంచాలని,200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన టెంట్లు, మజ్జిగ, మంచినీరు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనుల డిమాండ్ ల సాధనకై ఈ నెల 29 వ తేదీ ఉదయం 10 గంటలకు బందరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐక్యమత్యంతో మన కూలీలంతా ఏకమై ఈ పథకాన్ని కాపాడుకోవాలని కోరారు ఎస్ఎన్ గొల్లపాలెం సచివాలయం వద్ద కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సీ ఐ టి యూ జిల్లా కోశాధికారి బూరా సుబ్రహ్మణ్యం, మండల కార్యదర్శి సి హెచ్ జయరావు తదితరులు పాల్గొన్నారు.





గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జివిఆర్ ప్రసాద్‌రాజు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ద్వారానే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలుగు తీయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన 619 మంది విద్యార్థులు పట్టాలను అందుకున్నారని, వీరిలో 9 మందికి గోల్డ్ మెడల్స్, 8 మందికి సిల్వర్ మెడల్స్‌ను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రంథాలయాన్ని ఆధునీకరిస్తాం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ గ్రంథాలయాన్ని ఆధునికీకరిస్తామని జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ టి.జమలపూర్ణమ్మ



తెలిపారు. శనివారం నందిగామ గ్రంథాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధిలో భాగంగా ఎసి, ఫ్లోరింగ్, పుస్తకాలు, సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్ వలి, సిబ్బంది పాల్గొన్నారు.

వరుణ్‌కు ఎంఎల్ఎ అభినందన

ప్రజాశక్తి-నందిగామ: తెలంగాణ ఎంసెట్‌లో మూడో స్థానం



సాధించిన నందిగామకు చెందిన చల్లా ఉమేష్ వరుణ్‌కు ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్ రావు అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రముఖ వ్యాపారి చల్లా వెంకట నరసయ్య మనుమడు, చల్లా విశ్వేశ్వరరావు, దేవకీ దేవి కుమారుడు ఉమేష్ వరుణ్‌కు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల: కీసర గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ



డ్రెయిన్ల పనులకు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు శనివారం శంకుస్థాపన చేశారు. కీసర గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరం నర్సమ్మ, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, నాయకులు పరిటాల రామకోటేశ్వరరావు, ఉప సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: స్థానిక పిఎసిఎస్‌లో రైతులకు జీలుగులు, జనుములు పంపిణీ చేశారు. దీని వల్ల పచ్చిరొట్ట ఎరువులుగా ఉపయోగ పడుతుందని వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ తెలిపారు. పిఎసిఎస్ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లాది రాణి, రెడ్డిగూడెం ఎంపిటిసి సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, రైతు సలహామండలి అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వరెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పాలిటీ అండ్ గవర్నెన్స్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

యుపిఎస్‌సి, సివిల్స్‌లో చక్కటి ర్యాంకు సాధించి ఐఎఎస్ అధికారులుగా ప్రభుత్వ పాలనలో ఎంతో అభివృద్ధి చేసి ప్రజల్లో మంచి స్థానం సంపాదించే అవకాశం ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అన్నారు. ఎం.జి.రోడ్డులోని ఎస్.ఎస్. కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో భాగంగా శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి ఆధ్వర్యంలో రూపొందించిన 'పాలిటీ అండ్ గవర్నెన్స్' పుస్తకాన్ని మంత్రి జోగి రమేష్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జోగి రమేష్ మాట్లాడుతూ ఐఎఎస్, ఐపిఎస్‌లుగా ప్రభుత్వ పాలనలో ఉద్యోగ అవకాశం సాధించిన వారు సమాజాభివృద్ధి చేయడంలో భాగస్వాములవుతారని తద్వారా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి గొప్ప అధికారులను తయారు చేయడంలో శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారికి మంచి ర్యాంకులు సాధించడంతో పాటు ఎంతో మంది ఐఎఎస్‌లుగా వివిధ హోదాల్లో పని చేస్తున్నారని



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జోగి రమేష్

ఈసందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్రను అభినందించారు. శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల విడుదలైన సివిల్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 51 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. వవీరిలో రెండు తెలుగు రాష్ట్రాలలోని తెలుగు విద్యార్థులకు 19 ర్యాంకులు వచ్చాయని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికపుడు విజ్ఞానాన్ని అందించే విధంగా ప్రతి నెలా తమ అకాడమి ఆధ్వర్యంలో నిపుణులైన అధ్యాపకులతో స్టడీ మెటీరియల్‌ను రూపొందిస్తున్నామన్నారు.

భూముల మార్కెట్ విలువ పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రభుత్వానికి నరెడ్కో సెంట్రల్ జోన్ వినతి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి భూములు, స్థలాల మార్కెట్ విలువను పెంచే నిర్ణయం తీసుకోనుందని దీని వల్ల నిర్మాణ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఈనిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని నరెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ ఎన్‌స్పెక్టర్ జనరల్ రవీంధ్రనాథ్‌కు శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నరెడ్కో సెంట్రల్ జోన్ అధ్యక్షులు కె.ముక్తేశ్వరరావు మాట్లాడుతూ భూములు, స్థలాల మార్కెట్ విలువ పెంపును ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికే భవన నిర్మాణ రంగం ఎన్నో సమస్యలతో సతమతమవుతుందన్నారు. ఇటీవల కరోనా మహమ్మారి కారణంగా భనవ నిర్మాణ రంగంపై కుదేలైందని దీనితో ఇపుడు రేట్లు పెంచడం వలన నిర్మాణ రంగంపై అదనపు భారం పడుతుందని ఆంధోళన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో నిర్మాణాలు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో కార్మికులు కూడా వలస వెళ్లారని దీని కారణం:గా నిర్మాణ రంగం పూర్తి స్థాయిలో కొనసాగే పరిస్థితి లేదన్నారు. ఇటువంటి స్థితిలో భూములు ధరలు పెరగడం వలన కొనుగోలుదారుడిపై కూడా భారం పడుతుందన్నారు. మన ప్రక్క రాష్ట్రాలలోని ప్రభుత్వాలు మార్కెట్ విలువను పెంచకుండా నిర్మాణ రంగానికి, రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం ఇస్తున్నాయన్నారు. ఈపరిస్థితుల్లో కూడా మన రాష్ట్ర ప్రభుత్వం ఈసంవత్సరానికి భూములు, స్థలాలపై మార్కెట్ విలువ పెంపుదలను వాయిదా వేయాలని కోరారు. అలాగే భవన నిర్మాణ రంగ సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు.

నందిగామ సిఐగా హనీష్

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ సిఐ సతీష్ ఆకస్మికంగా



బదిలీ కావడం పట్ల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. సిఐ సతీష్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో విజయవాడ సిపి కార్యాలయంలో పనిచేసే హనీష్‌ను ఎస్‌హెచ్ఒగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం నందిగామ సిఐగా ఉన్న సతీష్ రెండు రోజులు సెలవు పెట్టడంతో హనీష్ శనివారం బాధ్యతలు తీసుకోలేదు.

వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-నందిగామ: వలంటీర్ల వ్యవస్థతో సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వలంటీర్లను సత్కరించి, పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, వైస్ ఎంపీపీలు ఆకుల రంగా, అన్నం పిచ్చయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోఆర్డి పద్మజ్యోతి, సర్పంచ్ రవి కిరణ్‌రెడ్డి, ఐలపోగు రాంబాబు, చిరుమామిళ్ల కిరణ్ పాల్గొన్నారు.

నెహ్రూ, వీరేశలింగం వర్ధంతి

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం భారత దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం వర్ధంతి నిర్వహించారు. ముందుగా గ్రంథాలయ అధికారి కె.రమాదేవి నెహ్రూ, వీరేశలింగం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు నెహ్రూ, వీరేశలింగం గొప్పతనం, వారు చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 గ్రంథ పాలకురాలు వై.ధనలక్ష్మి, సిబ్బంది కుమార్, ఫణిబాబు, గోపాలరావు, దుర్గాంబ, శ్రీనివాస శర్మ, నిర్వాహకులు పిల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: గొప్ప సంఘ సంస్కర్త, సాహితివేత్త కందుకూరి వీరేశలింగం అని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అన్నారు. కొండపల్లి పట్టణ జనవిజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొండపల్లి శాఖ గ్రంథాలయంలో కందుకూరి వీరేశలింగం 104వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయులు జి.అచ్యుతరావు, జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్‌కె సర్దార్ సాహెబ్, కార్యదర్శి ఎస్.నాగరాజు, గ్రంథాలయాధికారి డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.





నేడూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి-విజయవాడ

ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ విద్యుత్ రెవెన్యూ కార్యాయాల్లో విద్యుత్ బిల్లులు వసూలు కేంద్రాలు యదావిధిగా పని చేస్తాయని, వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎ.మురళీమోహన్ తెలిపారు. అందుబాటులో ఉన్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు పని చేస్తాయని పేర్కొన్నారు.

మహానాడులో సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ

రాజమహేంద్రవరంలో జరుగుతున్న టిడిపి మహానాడులో మొదటి రోజు ప్రతినిధుల సభలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మాజీ శాసన సభ్యురాలు తగిరాల సౌమ్య పాల్గొన్నారు. వేదికపై నారా చంద్రబాబు నాయుడుతో తెలుసు ఎన్టీఆర్ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడీ విభాగ అధ్యక్ష, కార్యదర్శులు ఆచంట సునీత, ఇంటిమాల ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి-తిరువూరు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఇళ్లు, ఇళ్ల స్థలాలను స్వామిత్వ పథకం కింద సమగ్ర సర్వే చేసి వారికి భూ హక్కు పత్రం ఇవ్వనున్నట్లు గ్రేడ్-2 విఒ హరి కష్ణ తెలిపారు. తిరువూరు మండల పరిషత్ కార్యాలయం లో స్వామిత్వ పథకం సర్వే ఎలా చేయాలనేదానిపై గ్రామ సచివాలయాల కార్యదర్శులకు సర్వేలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు హరికష్ణ పంచాయతీ విస్తరణ అధికా రి వెంకటరత్నంతో కలిసి శనివారం శిక్షణ ఇచ్చారు. సోమవారం నుండి అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో డ్రోన్ల సహాయంతో ఇల్లు, ఇళ్ల స్థలాలను సర్వే చేసి హద్దులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకం ఇదన్నారు. ఇది సామాజిక-ఆర్థి క సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. ఖచ్చితమైన భూ రికార్డులను అందిం చడం ద్వారా ఆస్తి వివాదాలను తగ్గిం చడానికి ఈపథకం ఉద్దేశించబడింద న్నారు. సర్వే చేసి హద్దులు కేటాయిం చేటప్పుడు ఏమైనా అభ్యంతరాలు వస్తే వాటిని రెవెన్యూ అధికారుల దష్టి కి తీసుకెళ్లి పరిష్కరించాలని సర్వే బందానికి హరికష్ణ సూచించారు.



ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గంపలగూడెం

చేసిన పనికి తగిన కూలి పొందాలని అందుకు అవసరమైన పనిని కూడా పూర్తి చేయాలని గంపలగూడెం ఉపాధి హామీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు కోరారు. శనివారం గంపలగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. పనులకు అవసరమైన వసతుల కల్పనలు ప్రశ్నించి, తగిన కూలీని పొందాలని కోరారు. 24 గ్రామపంచాయతీల్లో శనివారం 9,700 కూలీలు హాజరు కాగా 234 పనులను చేపట్టినట్లు వెంకటేశ్వరరావు వివరించారు.



జీజమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

జీజమ్మకు పలువురు నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : తెలుగురావుపాలెం మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు దివంగత జటావత్ రెడ్డి సతీమణి జీజమ్మ చిరస్మరణీయురాలని పలువురు కొనియాడారు. శనివారం జీజమ్మ 2వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కుటుంబ సభ్యులు, సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ తెలుగురావుపాలెం గ్రామ అభివద్ధికి మాజీ సర్పంచ్ జటావత్ రెడ్డి కషి చేయగా, ఆయన సహకారిగా జేజమ్మ వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, సిఐటియూ నాయకులు ఎండి.కరిముల్లా, సిపిఎం సీనియర్ నాయకులు కుంపటి బాబురావు, వెంకటేశ్వరరావు, జీజన్మ కుమారుడు జటావత్ బాలాజీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు గుర్తించండి : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో రెండో విడత పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అవసరమైన ప్రభుత్వ భూములు గుర్తించాలని ఎమ్మెల్యే వంశీ రెవెన్యూ అధికారులకు సూచించారు. గన్నవరం వైసీపీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఇళ్ల స్థలాల సమస్యపై రెవెన్యూ అధికారులతో వంశీ సమావేశం నిర్వహించారు. గుడివాడ ఆర్డీవో పద్మావతి, గన్నవరం తాసిల్దార్ నరసింహారావు,ఇతర అధికారులు హాజరయ్యారు. వంశీ మాట్లాడుతూ.. బాపులపాడు, గన్నవరం ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల్లో ఇళ్ల స్థలాలు కావలసిన పేదలు ఇంకా ఉన్నారని, ఇప్పటికే తన వద్దకు 19,763 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కొద్ది నెలల్లో వారికి రెండో విడతగా స్థలాలు కేటాయించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రైవేటు భూములు కొనుగోలు చేసి ఇవ్వడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, ప్రభుత్వ భూములు గుర్తించి వాటిలో ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని వంశీ చెప్పారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వంశీ

కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ



ప్రజాశక్తి-చల్లపల్లి : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేలా స్థానిక సంతబజార్ సెంటర్ లో శ్రీరామా క్లాత్ షోరూమ్ వద్ద పసుపులేటి నాగ వేంకట రోశయ్య, ఇమంది రమేష్ బాబు ల పర్యవేక్షణలో, శనివారం ఆరవ రోజు మజ్జిగ పంపిణీ చేశారు. టీ స్టాల్ కళ్యాణ్, మిఠాయి కొట్టు రాజాబాబు సహకారంతో కొనసాగు తున్న ఈ కార్యక్రమంలో దోచుకునుట 20 లీటర్ల మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామక్లాత్ షోరూం అధినేత పసుపులేటి రోశయ్య, మెండు కొండలు, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, వేముల హరికష్ణ పాల్గొన్నారు



అగ్నిప్రమాద బాధితులకు చేయూత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన చాట్రా గడ్డ రంగారావు గహం బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా అగ్నికి ఆహుతి కావడంతో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో నిరాశ్రయులు అయ్యారు. ఈ సందర్భంగా కోడూరు హై స్కూల్ కు చెందిన 1977-78 పదవ తరగతి పూర్వపు విద్యార్థులు స్పందించి రంగారావు కుటుంబానికి 5000 నగదు 15000 విలువచేసే గహోపకరణాలు శనివారం అందజేశారు. అన్నం యోగానందం, అన్నం వెంకటేశ్వరరావు, బడే భావనారాయణ, కొల్లి వెంకటేశ్వరరావు, పివి కష్ణారావు, కోట తిరుమలరావుతో పాటు పలువురు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

'సామూహిక రాయబారం' ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - గుడివాడ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు ఈనెల 29వ తేదీన మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సామూహిక రాయబారం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గుడివాడ రూరల్ మండలం చౌటుపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావుకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రూ.90 వేల కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.60 వేల కోట్లే కేటాయించిందన్నారు. దాని రీత్యా ఉపాధి పనులు తగ్గుతాయని, పనులు లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, అలాగే పని దినాలు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్లైన్ మస్తర్ విధానాన్ని రద్దు చేయాలని వాళ్ళు డిమాండ్ చేస్తున్నారని, గతంలో ఇచ్చినట్లు సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలన్నారు. అలాగే ఉపాధి హామీ కొత్త కార్డులు కూడా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి రజిని, ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు. **కంకిపాడు :** ఆన్లైన్ మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, రెండు పూటలా పనిచేసే పద్ధతిని విరమించుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. ఉపాధి రక్షణ యాత్రలో భాగంగా కంకిపాడు మండలం మంతెన, తెన్నేరు గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలను కలసి వారితో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ మస్టర్ విధానాన్ని ప్రవేస పెట్టటం వలన గ్రామీణ ప్రాంతాలలో సిగ్నల్స్ సరిగా లేక మస్టర్ పడకపోవడం తో కూలీలు పని పనిచేసినా హాజరు పడటం లేదని, అందువలన ఆరోజు కూలి రావడం లేదని వాపోయారు. ఉదయం పని పూర్తయినా, మస్టర్ కోసం, ఫోటో కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని, అలాగే రెండు పూటలా పని పెట్టడం వలన వేసవికాలంలో పనిచేయటం కష్టంగా ఉంటుందని, కావున ఆన్లైన్ మాస్టర్ విధానాన్ని,రెండు పూటలా పనిని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 29వ తేదీన మచిలీపట్నంలో జరిగే ఉపాధి హామీ కూలీల సామూహిక రాయబార కార్యక్రమాన్ని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టీ బుజ్జి ఉపాధి కూలీలు పాల్గొన్నారు **ప్రజాశక్తి-గూడూరు :** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను సిఐటియు కష్ణా జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీని 600 పెంచాలని , రెండల రోజులు పని దినాలు కల్పించాలని ,ఎఫ్ఎ లకు మ్యాండేస్ తో నిమిత్తం లేకుండా వేతనం 26000 ఇవ్వాలని, గతంలో ఇచ్చిన టెంట్ కి, పలుగుకి, మంచినీళ్లకు, మెడికల్ కిట్టుకు ,మెట్ కు ఇచ్చే పారితోషికాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ,మే 29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాలరావు, సిఐటియు గూడూరు మండల కార్యదర్శి భాషా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ఘంటసాల మండలం ఘంటసాల గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని మండల వ్యవసాయ కార్మికసంఘం నాయకులు వాకా రామచంద్ర రావు పరిశీలించి ఈనెల 29వ తేది సోమవారం ఉదయం 10గంటలకు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే సామూహిక రాయబార కార్యక్రక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు పంచారు. కార్మికులు మాట్లాడుతూ పని ప్రదేశంలో మంచినీళ్ల దొరకక యిబ్బందులు పడుతున్నామని నోర్లు ఎండిపోతున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో గోరిపర్తి సుజాత, మేట్లు ఐనంపూడి ప్రవీణ్ కుమార్, అన్నవరపు గోపి, కాకర్లమూడి శ్రీను, గద్దె నాగేశ్వరావు బలే దుర్గ, రామలక్ష్మి, నాగలక్ష్మి, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** పెదపారుపూడి మండలం ఈదుల మద్దాలి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాణి అగిడి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దశలవారీగా కార్మికుల సదుపాయాలను కోత విధిస్తుందని, అందులో భాగంగా గతంలో కల్పించిన మౌలిక సదుపాయాలు మంచినీళ్ల, టెంటు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మొదలగు సౌకర్యాలను తీసివేసిందని అన్నారు. ఎంతో ఉపయోగకరమైన ఇన్సూరెన్స్ పథకాన్ని రద్దు చేసిందని, ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోత విధిస్తూ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటోందన్నారు.ఉపాధి హామీపనిదినాలు 200 రోజులు పెంచాలని, రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని మౌలిక సదుపాయాలు పునరుద్ధరించాలని కోరుతూ, ఈనెల29న మచిలీపట్నం కలెక్టర్ ఆఫీసు వద్ద జరిగే సామూహిక రాయబారం కార్యక్రమంలో కార్మికులు అందరూ విధిగా పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు ప్రజాసంఘాల నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, ఉప్పలపాటి అనూష తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి :** సామూహిక రాయబారానికి తరలిరావాలని సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పాత మాజేరులో శనివారం ఉపాధి కూలీ పనులను పరిశీలించారు కూలీలసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎఫ్ ఏ కు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు నీడ కల్పించాలని, మంచినీరు మజ్జిగ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో లాగా పనిముట్లు పలుగు పారా ఇవ్వాలన్నారు రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, కేరళ రాష్ట్రంలో లాగా ఉపాధి కూలీలకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేయాలని, బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 29వ తేదీ జరిగే కలెక్టరేట్ సామూహిక రాయబారానికి అత్యధిక సంఖ్యలో తరలి రావాలని కూలీలకు ఆయన పిలుపునిచ్చారు. **ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) :** ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర్, వెంకటేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు ప్రతిఉపాధి కూలీలకు 100 నుండి 200 పనికల్పించాలని, అదేవిధంగా 600 వేతనం ఇవ్వాలని, రెండు పుట్ల పని విధానాన్ని రద్దు చేయాలని, పొలుగుపారా మంచినీళ్లకు డబ్బులు కేటాయించాలని, సమ్మర్ అలవెన్స ఇవ్వా లన్ని మరియు పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ టెంట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేట్లకు పారితోష్కని ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రతతో పాటుగా వారికి కనీస వేతనం 26,000 కేటాయించాలని, ఈ సమస్యల పరిష్కారానికి ఈనెల 29వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు రాయబార కార్యక్రమానికి ఉపాధి కూలీలందరూ తరలి రావాలని చెప్పి కోరారు.



గుడివాడలో...



ఘంటసాల



కంకిపాడులో...



చల్లపల్లిలో...



ఉంగుటూరు మండలంలో...



గూడూరులో...



పెదపారుపూడి

'ఎస్‌ఎల్' బాధితులకు చికిత్స

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు తిరుపతమ్మ పరామర్శించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారుల్లో ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ రాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ ప్రసాద్, మండల ఇన్చార్జి తహశీల్దారు నాగరాజు, సిఐ జానకిరామ్, వత్సవాయి ఎస్ఐ అభిమన్యు, ఎఎస్ఐ శంకర్, శ్రీనివాస్, వీఆర్ఓ వెంకట రత్నం తదితరులు ఉన్నారు.







ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అస్వస్థతకు గురైన కార్మికులు, ప్రమాదానికి కారణమైన ఎస్‌ఎల్ కంపెనీ (కింద)



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం నాయకురాలు నాగమణి



ఎస్‌ఎల్ కంపెనీని పరిశీలిస్తున్న అధికారులు

29న జర్నలిస్టుల డిమాండ్స్ డేను విజయవంతం చేయండి

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం వద్ద నిరసనకు ఎపిడబ్ల్యుజెఎఫ్ పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు మే 29వ తేదీన జర్నలిస్టుల "డిమాండ్స్ డే" జరుగుతుందని, దీనిలో భాగంగా ఆ రోజు ఉదయం 11 గంటలకు విజయవాడ ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్స్‌లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జర్నలిస్టుల నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు కొనసాగించాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టులపై దాడుల నిరోధానికి హోం శాఖ మంత్రి నేతత్వంలో రాష్ట్రస్థాయిలో హైపవర్ కమిటీ, అన్ని జిల్లాల్లో ఎస్‌పిల సారథ్యంలో కమిటీలను, వెల్ఫేర్ ఫండ్ కమిటీ, ఆరోగ్యబీమా సమీక్షా కమిటీ, మీడియా కమిషన్‌లను నియమించాలని, జర్నలిస్టులకు పెన్షన్, కార్మిక బీమా సదుపాయాలు కల్పించాలని, జర్నలిస్ట్ అవార్డులను ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, ఆ కౌన్సిల్‌తోపాటు అక్రిడిటేషన్ కమిటీల్లో ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎలకు ప్రాతినిధ్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రింట్, బ్రాడ్‌కాస్ట్ మీడియా జర్నలిస్టులంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

29న జగ్గయ్యపేట, పామర్రుల్లో నిధి ఆప్కే నికత్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని ఉద్యోగులు, పెన్షనర్లు, యజమానుల పిఎఫ్ సమస్యల పరిష్కారానికి ఈనెల 29వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిధి ఆప్కే నికత్ నిర్వహించనున్నట్లు విజయవాడలోని భవిష్య నిధి ప్రాంతీయ కమిషనర్ - 2 శ్రీకాంత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని వారికి జగ్గయ్యపేట రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ సమావేశ మందిరంలో, కృష్ణాజిల్లాలోని వారికి పామర్రు సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిడెడ్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు షెషన్లుగా జరిగే కార్యక్రమాల్లో యజమానులు, ఉద్యోగులు, పింఛనుదారులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

శ్రీకరుమారి అమ్మన్ శక్తిపీఠంలో ధూమావతి హోమం

ప్రజాశక్తి - వన్‌టౌన్

లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సివిఆర్ పై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో శనివారం జేష్ట శుక్లపక్ష అష్టమి శ్రీ ధూమావతి పరదేవత ఆవిర్భావ తిధి సందర్భంగా శ్రీ ధూమావతి అమ్మ హోమం ఘనంగా నిర్వహించారు. ప్రజా క్షేమం కోసం ఈ ధూమావతి హోమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ దేవీ కరుమారి అమ్మన్ పీఠంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ పూజా కార్యక్రమంలో శక్తీ పీఠం పీఠాధిపతులు శ్రీ కరుమారి దాసు, జ్ఞానేశ్వర్, ఆలయ అర్చకులు దీక్షితులు, భక్తులు శ్రావణ కుమార్ చాముందేశ్వరి, లక్ష్మినరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల టూర్ షెడ్యూల్ ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

రూ.42 లక్షలు ఖర్చవుతుందని అంచనా. మిగిలిన ఐదుగురు వ్యక్తిగతంగా ఖర్చు చేసుకోవాల్సి ఉంటుంది.

ప్రజాసమస్యలు విస్మరించి యాత్రలకా ?

నిండుకున్న విఎంసి ఖజానాతోపాటు పలు ప్రజా సమస్యలు పరిష్కారానికి ఎదురు చూస్తున్నాయి. సమ్మర్ యాక్షన్‌ప్లాన్ నేటికీ అమలు కావడంలేదు. నగరం చుట్టుపక్కల, శివారు కాలనీల ప్రజలు మంచినీటికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంచినీటి ఎద్దడి విషయాన్ని ఎంఎల్‌ఎలు, కార్పొరేటర్ల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేకుండా పోయింది. మరోవైపు గ్రాంట్లు, ఇతర నిధులు సుమారు ఐదారు వందల కోట్లు విఎంసికి రావాల్సి ఉంది. కానీ అధికార వైసిపి ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు వీటిని రాబట్టడంతో విఫలమవుతున్నారనే విమర్శ ఉంది. అంతేగాక నిధులు అందుబాటులో లేక శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపు లేక పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు మందుకు రాలేని పరిస్థితి, పెరుగుతున్న పన్నుల భారాలు తదితర సమస్యలతో నగర వాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్న విషయం తెలిసిందే.

నదీ పరివాహక ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా కష్ణలంక సీఐ ఎంవి దుర్గారావు పలు చర్యలు తీసుకున్నారు. నో స్విమ్మింగ్ ఇన్ రివర్ అంటూ నదిలో ఈత కొట్టడాన్ని నిషేధించారు. నదిలో సుడిగుండాలు ఉన్నాయి, ఈత కొట్టడం ప్రమాదకరం అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఇటీవల ఈతకు వెళ్లి పలువురు మరణించిన సంగతి తెలిసిందే. వేసవి కాలం కావడంతో ఈ సంఘటనలు మరిన్ని చోటు చేసుకుంటున్నాయి,కష్ణలంక సీఐ దుర్గారావు ముందస్తు చర్యలు చేపట్టారు. కష్ణానది పరివాహక ప్రాంతాల్లో అనేక ప్రాంతాల్లో ప్రజలు హెచ్చరిస్తూ, ఈ ప్రాంతాల్లో ఎక్కడ నదిలోకి దిగకుండా పటిష్ట బందోబస్తుకు సంబంధించిన అంశాలు తెలియజేస్తూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ఘాట్లో ఉన్నాయి. ఈ నది పరివాహక ప్రాంతాల్లో ఎవరు నదిలోకి ప్రవేశించవద్దని, అలా ప్రవేశించు వారు ప్రమాదాల ను కొని తెచ్చుకోవద్దని, ఇప్పటికే కష్ణలంక సీఐ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించారు. ఈ క్రమంలో తాజాగా ఈ ప్రత్యేక సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడమే తమ లక్ష్యంగా పోలీసులు నిరూపిస్తూ ముందస్తు చర్యలు చేపడుతున్నారు. కష్ణలంక సీఐ చేపడుతున్న చర్యలు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఓ వరుణుడా..!!

కవికాలమ్

భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న సకల జీవరాశిని చల్లని చిరు గాలితో అందలం ఎక్కించి భూమిజని మెత్తగా స్పృశించి మనోహరమైన మట్టి సువాసననీ నాశికా కుహరంతో అఘ్రానించేలా చేస్తూ మేఘావత్తిలోని దూది పింజాలను దట్టమైన నీటితో నింపి వస్తున్నాను, వచ్చేస్తున్నానని ఊరిస్తూ రాకపోగా...అతిశయంగా ప్రచండమైన ఈదురు గాలులతో స్వైర విహారం చేస్తూ సరిగ్గా పంట చేతికందే సమయానికి ఎన్నో పంట పొలాలను, అన్నదాతల అనుమతి లేకుండా భూతర్పణం గావించి వారి ఆశలను అడియాశలు జేసి అతివష్టి అనావష్టి కాలాల భయానక పరిస్థితులను పరిచయం చేస్తూ కర్షకుల కన్నీటి చుక్కలకు కారణమవుతున్న ఓ కశ్యప ప్రజాపతి అదితి సంతానంలో ఒకడిగా పేరు గాంచి పడమటి దొరయైన ఓ జలాధిపతి అన్నీ తెలిసినా ఏమి తెలియనివాడిలా ఉంటూ ఎందరో హలజీవుల నెత్తురి కోసం అఱ్రులు చాస్తున్న నీకు నేను ఏమని విన్నవించుకోవాలి !!!! నైరుతి రుతుపవనాల రాక కోసం ఎదురుచూస్తున్న మానవాళిని ఇలా భయంకరమైన మెరుపులు, కర్ణ భేరి చిల్లులు పడేలా ఉరుములతో విరుచుకు పడుతూ ఏదో కొన్ని వర్షపు చుక్కలను జారవిడిచి సకల జీవ ప్రాణ కోటిలో భాగమైన దేహవంతులను భయపెట్టడం సమంజసమేనా వరుణ దేవా!!!

- మోహన రాహిన్య

అధ్వానంగా చింతలమడ రహదారి

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో లక్ష్మీపురం నుండి చింతలమడ దళితవాడ కు వెళ్లే రహదారి శిధిలావస్థకు చేరడంతో గ్రామస్తులు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. చింతల మండ దళితవాడ నుండి నిత్యం విద్యార్థులు, చల్లపల్లి మండల కేంద్రానికి వచ్చే గ్రామస్తులు దళిత రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు దళితవాసులు తెలిపారు. ముఖ్యంగా చదువుకునేందుకు చిన్నారులు, ఉన్నత పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనివా పోతున్నారు. చిన్నపాటి వర్షానికే గోతుల నిండా నీళ్లు చేరడంతో క పడుతున్నామని తెలిపారు. లక్ష్మీపురం నుండి రెండు కిలోమీటర్ల పొడవు గల ఈ రహదారి గోతులు పడి ఎత్తు పొల్లాలుగా ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు. రాళ్లు పైకి లేచి మొన తేలడంతో వాహనాలకు పంచర్లు పడి నాన్న అగచాట్లు పడుతున్నట్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2003లో ఏర్పాటు చేసిన రహదారి పై నేటి వరకు చారెడు మట్టి కూడా పోయిలేదని దళితవాసులు ఆరోపిస్తున్నారు. నాబార్డ్ నిధులతో శాసనసభ్యులు పాటూరి రామయ్య, గతంలో ఎంపీ పల్లబునేని బాల శౌరి నిర్మాణాలు చేసినట్లు తెలిపారు . నాటి నేటి వరకు ప్రభుత్వాలు మారిన వాళ్లకు స్పందించకపోవడంపై దళితవాసులు అధికారులపై మండిపడుతున్నారు. ఎన్నికల సమయంలో వచ్చి వాగ్దానం చేసి వెళ్లిన నాయకులు నేటి వరకు ఆ గ్రామ వైపు కన్నెత్తి చూడలేదని



ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని చల్లపల్లి మండలం వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బండారు కోటేశ్వరరావు, పల్లె సుబ్బారావు, నిమ్మగడ్డ శ్రీనివాసరావు, గుర్రం ఏలేశ్వరం, గుమ్మడి జాన్ బాబు తదితరులు డిమాండ్ చేస్తున్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మొవ్వ : ఉపాధి కార్మీకుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల29న మచిలీపట్నంలో జరిగే సామూహిక రాయబారం కార్యక్రమానికి కార్మి కులు అందరూ కలసి రావాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు విజ్ఞప్తి చేశారు. మొవ్వ మండలం, బార్లపూడి గ్రామంలో ఉపాధి కార్మికులతో ముఖాముఖి నిర్వహించిన నారాయణరావు సామూహిక రాయబారం కార్యక్రమం ఉదేశ్యాలను వివరించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఈ మేరకు రూపొందించిన వినతిపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం పాలంకిపాడు బార్లపూడి, కొండవరం గ్రామాలలో పర్యటించి ఉపాధి కార్మికులు మేట్లుతో కలిసి సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ రూపొందించిన వినతి పత్రాలను ఆయా గ్రామ సచివాలయాలలో బాధ్యులకు అందించారు.

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం కేతవీరుని పాడు గ్రామం లో రైతు భరోసా కేంద్ర (ఆర్ బి కే) నందు ఖరీఫ్ 2023 - 24 సంవత్సరాల సీజన్కు సంబంధించి పచ్చిరొట్ట ఎరువులు, జీలుగ అందుబాటులో ఉన్నాయని గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మస్తాన్ తెలిపారు. మొలక శాతాన్ని పరిశీలించి (జర్మినేషన్ ప్రాసెస్ చేసిన) రైతులకు అందిస్తున్నామని తెలిపారు. జీలుగ ఎకరాకు వాడే విత్తన మోతాదు 10 కిలోలు దీని ఖరీదు 790రూపాయలు కాగా ప్రభుత్వం వారు 50 శాతం రాయితీపై రైతులకు అందిస్తున్నారు. రైతులకు రాయితీపై 395 రూపాయలకే లభిస్తుందని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు కావలసిన రైతులు కేతవీరునిపాడు గ్రామం లోని ఆర్.బి.కే. నందు డి -క్రిషి యాప్ లో నమోదు చేసుకుని రాయి తీపై ఇస్తున్న విత్తనాలను పొందాలన్నారు.

ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశములను మేరకు ప్రతి శనివారం హౌసింగ్ కార్యక్రమం కింద లే-అవుట్-2 నందు లబ్దిదారులు నిర్మించుకొనుచున్న ఇండ్ల ప్రగతిని హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్, పురపాలక సంఘ సెక్రెటరీలు, ఇంజినీరింగ్ సిబ్బందితో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఇంక ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్దిదారులకు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని కోరారు.

యోగా, ధ్యానంలో విద్యార్థులకు శిక్షణ



ఉయ్యూరులో...



ఘంటసాలలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : యోగా, ధ్యానంతో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత అలవరుచుకుని చనతీ గుర్తు చుకోవచ్చుని యోగా శిక్షకురాలు ఎ.శతి సుహాసిని అన్నారు. స్థానిక శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు శనివారం యోగా, ధ్యానంలో శిక్షణ నిచ్చారు. యోగా నేర్చుకోవడం వల్ల ప్రయోజనాలు వివరించి ప్రతిరోజు యోగా చేయడం అవరుచుకోవాలన్నారు. అనంతరం బేసిక్ గ్రామర్, కమ్యూనికేషన్ స్కిల్స్పై అవగా హన కల్పించారు. గ్రంధాలయ అధికారి బి.రమణి పలు అంశాలను తెలియజేశారు. ప్రజాశక్తి-ఘంటసాల : పౌష్టిక ఆహారమును తీసుకోవడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు అని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం గహ విజ్ఞాన శాస్త్రవేత్త జి కృష్ణవేణి తెలిపారు. శనివారం ఘంటసాల గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ప్రాథమిక, హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక గ్రంథాలయం, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో గ్రంథాలయ అధికారి ఎం.శరత్ కుమార్ అధ్యక్షతన శిక్షణ ఇచ్చారు. గహ విజ్ఞాన శాస్త్రవేత్త కష్ణవేణి మాట్లాడుతూ కొర్రలు, సామలు, ఊదలు వంటి మిల్లెట్స్ వాడకంను ఆహారంలో అలవాటు చేసుకోవాలన్నారు. రాగి జావ వాడకం వలన ఆరోగ్యరీత్యా ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఫైవ్ స్టార్, కిట్ క్యాట్ వంటి పలు రకాల చాక్లెట్లను కెవికె ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, క్యారమ్స్, చెస్ ఆటలు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బి నవీన్, ఎం మంజువాణి, కె రేవతి పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘ రాష్ట్ర న్యాయ సలహాదారులు లంకి శెట్టి బాలాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో మచిలీపట్నం ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీతో ఫోటో గ్రాఫర్లు కూడా మారాలని అన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా ముఖ్య కేంద్రాల్లో సంఘం కోసం స్థలాలు కేటాయించాలని బాలాజీ కోరారు. వద్ధులైన ఫోటోగ్రాఫర్లకు పెన్షన్ సదుపాయం, అర్హులైన వారికి ప్రభుత్వ పరంగా రుణ మంజూరు కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పానాసోనిక్ కంపెనీ



తరపున నూతన కెమెరాలు ఏర్పాటు చేసి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1 వ డివిజన్ కార్పొరేటర్ జోగి చిరంజీవి, మచిలీపట్నం సంఘ అధ్యక్ష కార్యదర్శులు చిలంకుర్తి శేషు, అనంత బాబు కోశాధికారి శ్రీరామ్, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వడం చారిత్రాత్మకం

ప్రజాశక్తి-పమిడిముక్కల : అమరావతిలో పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే సాధ్యమైందని, ఇది ఒక చారిత్రాత్మకమని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరు చంద్రపాల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దళితుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అభినందనీయులన్నారు. అమ్మ ఒడి, విద్య దీవెన, నాడు-నేడు, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలతో వైసిపి ప్రభుత్వం పేదలను ఆదుకుంటోందన్నారు. మండలంలోని తాడింకి, లంకపల్లి, మేడూరు గ్రామాలలో దళితుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని అన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో కొవ్వూ రుకు చెందిన తాతా శివరాం యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం కరుణాపీఠంలోని వృద్ధులకు అన్నదానం, నెలకు సరిపడా సరుకులు పంపిణీ కార్యక్రమం చేశారు. యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు తిరుపతయ్య, లయన్స్ క్లబ్ ఉమ్మడి కష్ణాజిల్లా కన్వీనర్ యలమర్తి కష్ణారావు, ఆర్కే ఫౌండేషన్ అధ్యక్షులు కొల్లాబత్తుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అరకు వ్యాలీ విహారయాత్రకు ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఏపిఎస్ఆర్టీసి బందరు డిపో నుండి జూన్ 2 వ తేదీ రాత్రి 9 గంటలకు అరకు వ్యాలీ విహార యాత్రా స్పెషల్ సూపర్ లగ్జరీ బస్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ టి పెద్ది రాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు తుని, నర్సీపట్నం, లంబసింగి, పాడేరు, అరకు మీదుగా విశాఖపట్నం చేరుతుందని చెప్పారు. తిరిగి 4 వ తేదీ రాత్రి 10 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి 5 వ తేదీ ఉదయం 7 గంటలకు మచిలీపట్నం చేరుతుందన్నారు. సర్వీస్ ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యము కల్పించబడిందని తెలిపారు. ఒక్కరికి రూ. 2600 చప్పున బస్సు ఛార్జి ఉంటుందన్నారు. ప్రతి శుక్రవారం, వారాంతపు సెలవు రోజులలో సూపర్ లగ్జరీ లేదా ఏసి బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విహార యాత్రికులకు అరకులో వసతి ఏర్పాటుకు సౌకర్యం కల్పిస్తామని, వసతి చార్జీలు యాత్రీకులు చెల్లించవలసి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 7382903240, 9618480995 సంప్రదించాలని సూచించారు.

రాజదండనను పార్లమెంట్‌లో ప్రతిష్టించడం సరికాదు

ప్రజాశక్తి-గుడివాడ : గత ప్రభుత్వాలు మతతత్వ శక్తులకు అడ్డుకట్ట వేస్తే నేటి బిజెపి ప్రభుత్వం మతతత్వాలను ప్రోత్సహించే విధంగా పరిపాలన సాగిస్తుండటం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి మండిపడ్డారు. శనివారం స్థానిక కామ్రేడ్ సుందరయ్యభవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ మత గురువులకు ఇచ్చే రాజదండన పార్లమెంట్ భవనంలో ప్రతిష్టించడం సరికాదన్నారు. కరోనా తర్వాత దేశం ఆర్థిక సంక్షోభంలో కూరికిపోయిందని, ఇటువంటి సమయంలో కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి పార్లమెంట్ భవనాన్ని నిర్మించడం అవసరమా అని ఆర్.సి.పి రెడ్డి ప్రశ్నించారు.

దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి - మొవ్వ : ఏడుగురు సభ్యులు గల ఐరన్ దొంగల ముఠాను అధుపులో తీసుకొని వారి వద్ద నుండి రెండున్నర లక్షల రూపాయిలు విలువైన ఐరన్‌తోపాటు నేరానికి ఉపయోగించిన వాహనాన్ని కూచిపూడి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం కూచిపూడి పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పామర్రు సిఐ ఎన్. వెంకటనారాయణ మాట్లాడుతూ ఈ నెల 24వ తేది తెల్లవారుజామున మొవ్వ మండలం అయ్యంకి గ్రామ శివారులో ఉన్న బాలాజీ ఆగ్రోఫుడ్ కంపెనీకి చెందిన ఇనుప గడ్డర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామన్నారు. జిల్లా ఎస్పి పి. జాషువా ఆదేశాల మేరకు గుడివాడ డి.యస్.పి. పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో సి.ఐ. వెంకటనారాయణ ఆధ్వర్యంలో కూచిపూడి ఎస్.ఐ డి.సందీప్ తన టీమ్‌తో నేర పరిశోధన చేసి అయ్యంకి క్రాస్ రోడ్డు వద్ద నేరానికి పాల్పడిన ఏడుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని వారి నుండి రెండున్నర లక్షల రూపాయిలు విలువైన ఐరన్‌ను, చోరి సొత్తును తరలించడానికి ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారన్నారు. విచారణలో దొంగలముఠా సభ్యులు గుడివాడలోని పంచవత్తుల కాలనీకి చెందినవారిగా గుర్తించామన్నారు. ఈ ముఠా కూచిపూడి, గుడ్లవల్లేరు, పామర్రు పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసినట్లు చెప్పగా సదరు పై మూడు స్టేషన్ పరిధిలోని దొంగతనాలకు సంబంధించి రెండునర్రలక్షల రూపాయిలు విలువైన ఇనుమును నేరానికి ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్లు సిఐ వెంకట నారాయణ వివరించారు.





వాలంటీర్ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు : విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: పరిపాలనలో సచివాలయం, వాలంటీర్ వ్యవస్థలు ఒక విప్లవమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గవర్నర్ పేటలోని ఐ.వి.ప్యాలెస్‌లో 28, 29, 31, 32, 33, 36 డివిజన్ల వాలంటీర్లకు నిర్వహించిన సేవా పురస్కారాల ప్రదానోత్సవ వేడుకలలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ రెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన 320 మంది వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. నిస్వార్థ సేవలకు ప్రతిరూపం వాలంటీర్ల వ్యవస్థ అని ఎమ్మెల్యే మల్లాది అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ సజన, సీడీఓ జగదీశ్వరి, కార్పొరేటర్లు బాలి గోవింద్, శర్వాణీ మూర్తి, కొంగితల లక్ష్మీపతి, పెనుమత్స శిరీష సత్యం, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణి, నాయకులు కనపర్తి కొండా, గుండె సుందర్ పాల్, కొండలరావు, జయకర్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: బలివాడ రామారావు పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా కోటేశ్వరమ్మ అనే పేద మహిళకు కుట్టుమిషన్‌ను అందచేశారు. శనివారం శ్రీ సరస్వతి ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బలివాడ శివకుమార్ పట్నాయక్ కుట్టు మిషన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమ్ స్కూల్ అధినేత నల్లూరి సూర్యారావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ రాజగిరి సోమేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



సంపత్‌కు టిడిపి సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: సివిల్స్ లో 805వ ర్యాంకు సాధించిన నందిగామ పట్టణానికి చెందిన మన్నం సుజిత్ సంపత్ ను శనివారం నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సన్మానించి సత్కరించారు. సుజిత్ తల్లిదండ్రులు పంచాయతీ రిటైర్డ్ కార్యదర్శి కోఆప్షన్ సభ్యులు ఎంవై దాసు, తల్లి ఉపాధ్యాయురాలు శ్యామలను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు టిడిపి నాయకులు శాఖమూరి వంశీధర్, కాసర్ల లక్ష్మీనారాయణ టిడిపి నందిగామ పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని చింతలతోపు 5వ వార్డులో వట్టెం సాంబశివరావు వీధిలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ రాఘవేంద్ర సుమారు నాలుగు లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక 7వ వార్డులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్‌రావు, మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వర రావు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, వైఎస్ఆర్సీపీ నాయకులు పూసాల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలపై సందేహాలెన్నో..?

గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం పంపిణీ చేసిన పట్టాలపై లబ్ధిదారులకు పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్ 5 జోన్ పరిధిలో ఉన్న స్థలాల భూమికి సంబంధించి షరతులకు లోబడే ఇళ్ల పట్టాల హక్కులు వర్తిస్తాయని రెవెన్యూ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఆర్-5 జోన్‌లో రాజధానేతర గ్రామాల ప్రజలకు స్థలాలు కేటాయించడంపై హైకోర్టులో తీర్పు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం హడావుడిగా ఈ స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందనే చర్చ, విమర్శ లేకపోలేదు. పేదల సంక్షేమమే తమ ప్రభుత్వం ధ్యేయమని చెప్పుకోవడంతో పాటు ప్రధాన ప్రతిపక్షం టిడిపితో పాటు ఒక సామాజికవర్గాన్ని దెబ్బతీయాలనే ఆలోచనతోనే రాజధాని ప్రాంతంలో అధికార వైసిపి స్థలాల పట్టాల కార్యక్రమాన్ని చేపట్టిందనే చర్చ నడుస్తుంది. ఒక వైపున రాజధాని ప్రాంత రైతుల నిరసనలు, మరొక వైపున విజయవాడ నగర వాసులకు ఎక్కడో రాజధాని ప్రాంతంలో స్థలాలిచ్చినంత మాత్రాన ఎంత వరకు ఉపయోగించుకుంటారనే చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వానికి పేదల పట్ల చిత్తశుద్ధి, ప్రేమ ఉన్నట్లయితే ఎక్కడికక్కడ భూములను సమీకరించి ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. విజయవాడ నగర ప్రజలకు రాజధాని ప్రాంతంలో ఇళ్ల పట్టాలు ఇస్తే రోజువారీ కూలీకెళ్లి కుటుంబాలను పోషించుకునే వారి పరిస్థితి ఏమి కావాలని ప్రశ్నిస్తున్నారు. ఎంతో విలువైన, ప్రజలకు అందుబాటులో ఉన్న విజయవాడలోని ప్రభుత్వ స్థలాలను పేదలకు పంపిణీ చేస్తే బాగుండేదని అభిప్రాయపడుతున్నారు. సిఎం చేతుల మీదుగా కొద్ది మందికి పట్టాలు పంపిణీ చేసి, మిగిలిన వేలాది మందికి తరువాత పంపిణీ చేస్తామని అధికారులు చెప్పడంతో మండుటెండలో అనేక అవస్థలు పడుతూ వెళ్లిన వృద్ధ మహిళలు, పిల్లల తల్లులు, అనారోగ్యంతో వెళ్లిన వారు ఉసూరుమంటూ వెళ్లిన బస్సుల్లోనే తిరుగుముఖం పట్టక తప్పలేదు. సభా వేదిక పరిసరాల్లో మంచినీరు, భోజన సదుపాయం, నీడ వంటి సదుపాయం లేక మహిళలు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. ఎండ తీవ్రతలకు అనేక మంది సొమ్మశిల్లి పడిపోయారు. వడగాలులకు సిఎం సభావేదిక వద్దకు కూడా చేరుకోకుండానే కనీసంగా బస్సులు కూడా దిగకుండా, అలాగే అనేక మంది తిరుగుముఖం పట్టారు. మరొక వైపున లబ్ధిదారులను, జనాలను సిఎం సభకు



తరలించడానికి వాహనాల ఏర్పాటుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకోకుండా, అధికారాన్ని ఉపయోగించుకొని వందలాది ఆర్టీసి సర్వీసులను మళ్లించడంతో విజయవాడ సిటీతో పాటు రూరల్ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. మండుతున్న ఎండలకు తోడు ఆర్టీసి సర్వీసులు అందుబాటులో లేకపోవడంతో ఉద్యోగులు, ఆయా వృత్తుల వారు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడటమే గాక, ప్రయివేటు వాహనాలకు



అధిక మొత్తంలో చెల్లించి, వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పిఎన్ బస్‌స్టేషన్, సిటీ టెర్మినల్, ఇతర బస్‌స్టాఫ్‌ల్లో గంటల తరబడి వేచి ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. లబ్ధిదారుల తిరుగు ప్రయాణంలో కొన్ని అపస్మృతులు చోటు చేసుకున్నాయి. పట్టాల పంపిణీకి వెళ్లి తిరిగి వస్తున్న లబ్ధిదారులు, వైసిపి కార్యకర్తలు ఉన్న ఆర్టీసి బస్సు రామవరప్పాడు వద్ద ఆర్టీసి బస్సును టిప్పర్ ఢీకొట్టడంతో తృటిలో ఘోర ప్రమాదం తప్పినట్లయింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్‌కు చెందిన 48 మంది లబ్ధిదారులు, వైసిపి కార్యకర్తలు ఈ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో రామవరప్పాడు వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో 15 మంది తీవ్రంగా, మరో 10 మంది స్వల్పంగా గాయపడటంతో విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, చికిత్స అందించారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వైద్యశాలకు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, కొంత ఆర్థిక సాయం కూడా చేయడం జరిగింది. అనేక అవాంతరాలు, అపశృతులు, సందేహాలు, నిరసనల నడుమ పంపిణీ చేసిన ఇళ్లస్థలాల్లో పేదల సొంతి కల ఏ మేరకు తీరుతుందో వేచి చూడాల్సిందే.

వి.హెచ్.రాజు

మలబార్‌లో మైమ్ ఆభరణాల ప్రదర్శన



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎం.జి.రోడ్డులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ నందు మైమ్ డైమండ్ ప్రదర్శనను వాసవ్య ఫిజియోథెరపి డైరెక్టర్ అండ్ చీఫ్ ఫిజియోథెరపిస్టు డాక్టర్ సుదీప్తి వర్ధన్ శనివారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈడైమండ్ షోలో నగలు , వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, ప్లాటినం ఆభరణాలు, పురుషులకు సంబంధించి ప్రత్యేక ఆభరణాలు ఉంటాయని అన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మార్కెటింగ్ హెడ్ ఖాసిం మాట్లాడుతూ మైమ్ డైమండ్ షో జూన్ 4వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. వివాహాని శుభకార్యాలు సందర్భంగా ప్రత్యేక ఆఫర్లలో కూడా ఆభరణాలను అందిస్తున్నామని తెలిపారు. నూరుశాతం ఐబిఎస్ హాల్‌మార్క్‌తో ధృవీకరించబడి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆభరణాలను అందిస్తున్నామని తెలిపారు.



చంద్రబాబుకు ఖడ్గం బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్

మహానాడులో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడును ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న సత్కఇరంచారు. శాలువా కప్పి నెమలి ఫింఛంతో తయారు చేసిన మాల వేసి వీర ఖడ్గాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో కటకంశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించుకోండి

ప్రజాశక్తి-గంపలగూడెం

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన లేఔట్ లో పక్కా గహాలను నిర్మించుకోవచ్చు అని గంపలగూడెం ఎంపీడీవో వై పి రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం పెద్ద కుమెరలో లబ్ధిదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతి గహానికి ప్రభుత్వం రూ.1.80 లక్షలు అందజేస్తుందని, వీటి నిర్మాణానికి త్వరితగతిన ముందుకు రావాలని లబ్ధిదారులను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కిషోర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

నాడు నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-గంపలగూడెం

పెద్దకొమెరలో గల కేజీబీవీ పాఠశాల నందు నిర్మితమవుతున్న పాఠశాల అదనపు తరగతి గదులను శనివారం ఎంపిడిఓ పరిశీలించారు. సత్వర చర్యగా నిర్మాణ పనులను పూర్తి చేయించాలని ప్రిన్సిపల్ మోక్షగుండం వెంకటలక్ష్మిని ఆదేశించారు. కొనసాగుతున్న పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని వివరించారు.

హ్యూమన్‌రైట్స్ కమిటీ కో కన్వీనర్‌గా రాజు

ప్రజాశక్తి-వన్‌టౌన్: బెజవాడ బార్ అసోసియేషన్ (బిబిఎ) మానవ హక్కుల కమిటీ కో కన్వీనర్‌గా హెచ్‌బి కాలనీకి చెందిన న్యాయవాది వి.ఎన్. రాజు నియమితులైనట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, మానవులందరికీ కులం, మతం, జాతి, భాష, ప్రాంతం, లింగ బేధాలు లేకుండా కొన్ని మౌలిక హక్కులు ఉంటాయని, ప్రతి వ్యక్తి తన పరిస్థితులతో సంబంధం లేకండా సమాజంలో ఒక సభ్యుడిగా అనుభవించే కనీస హక్కులనే మానవ హక్కులు అంటారని తెలిపారు. స్వేచ్ఛగా, హుందాగా జీవించే హక్కు, బానిసత్వం, హింస నుండి స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, విద్య హక్కు లాంటి మరెన్నో హక్కులు ఉన్నాయని, ఎక్కడైనా సరే మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా తన వంతు కషి చేస్తానని అన్నారు. తన మీద నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన బీబీఏ ప్రెసిడెంట్ కె.బి.సుందర్, జనరల్ సెక్రటరీ జన్ను శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ పుప్పాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



నేడు మద్య నిషేధం కోసం దీక్ష

ప్రజాశక్తి-వన్‌టౌన్: సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు గాంధీనగర్‌లోని ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలను చేయనున్నట్లు గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ నాగరాజన్ తెలిపారు. శనివారం ఊర్మిళానగర్‌లోని గాంధీ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మద్యపానం వల్ల అనేక కుటుంబాలు సర్వ నాశనం అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని, ప్రత్యేక హోదా లేకుండా రాష్ట్రం అభివద్ధి చెందడం అసాధ్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని గాంధీ నాగరాజన్ డిమాండ్ చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్, సిబిఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించ గలిగేలా ఉండాలని, వారిపై అనుచిత పెత్తనం ఉండకూడదని పేర్కొన్నారు. ఈ అంశాలన్నింటినీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తాను నాలుగు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు వివరించారు .ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యురాలు బంగారు భారతి తదితరులు పాల్గొన్నారు.

